## హెల్త్ సెంటర్లకు డాక్టర్ల నియామకం కోసం కృషి చేస్తా : మాచర్ల మున్సిపల్ చైర్మన్



జనసముద్రంన్యూస్, అక్టోబర్ 2,
పల్నాడు జిల్లా, మాచర్ల.

మెరుగైన సేవలు అందించేందుకు ఏర్పాటు చేసినహెల్త్ సెంటర్లకు డాక్టర్ల నియామకానికి కృషి చేస్తానని మాచర్ల మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు అన్నారు.

ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 4వ వార్డు, జెండాచెట్టు, 10వ వార్డులలోనీ అర్బన్ హెల్త్ సెంటర్లకు డాక్టర్ల లేమిని గుర్తించామన్నారు. ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సహకారంతో సమస్యను పరిష్కారించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## ప్రతి ఒక్కరూ మహాత్మా గాంధీజి అడుగుజాడల్లో నడవాలి .

### అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి .



లక్కిరెడ్డిపల్లె రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ అక్టోబర్ 2

ప్రతి ఒక్కరూ జాతిపిత మహాత్మా గాంధీజి అడుగుజాడల్లో నడవాలని అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు.బుధవారం స్థానిక ఎంపీపీ నివాసంలో స్వాతంత్ర సమరయోధుడు మహాత్మ గాంధీ 155వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఆంగ్లేయుల పాలన నుండి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన నాయకులలో జాతిపిత మహాత్మా గాంధీ అగ్రగణ్యుడని కొనియాడారు.సత్యము, అహింసలు గాంధీ నమ్మే సిద్ధాంత మూలాలని, సహాయ నిరాకరణ, సత్యాగ్రహము అతని ఆయుధాలు అన్నారు.నాటికి నేటికి వన్నెతెరగని ఆదర్శమూర్తి ,అహింస, సత్యాగ్రహం, శాంతి, ప్రేమ మున్నగు భావాలను వజ్రాయుధముగా చేసుకుని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని తరిమికొట్టిన కర్మయోగిగా ఎందరో నాయకులకు ఆదర్శ ప్రాయుడని ఆయన అభిప్రాయపడ్డారు. మహాత్ముల జన్మదిన వేడుకలను జరుపుకోవడం ప్రతి భారతీయుని బాధ్యత, అని వారి సిద్ధాంతాల పట్ల నమ్మకం కలిగి ప్రవర్తించాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, సర్పంచ్ వెంకటనారాయణ రెడ్డి,జనార్దన్ రెడ్డి,రమణయ్య, మాజీ చైర్మన్ నరసింహరెడ్డి, ఎంపిటీసీ సుబ్బరాయుడు, ఉప సర్పంచ్ రాజారెడ్డి, మైనార్టీ నాయకులు చాన్ బాషా , జాకీర్, వార్డు మెంబర్ సైమన్, రవి ఆచారి, నాగేంద్ర బాబు,సభాపతి నాయుడు, గంగరాజు, అర్జహాన్, తదితరులు పాల్గొన్నారు.

## మద్దిరేవుల గ్రామ సచివాలయంలో గ్రామ సభ నిర్వహించడం జరిగింది



లక్కిరెడ్డిపల్లె రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం జనసముద్రం న్యూస్ అక్టోబర్ 2

లక్కిరెడ్డిపల్లి మండలంలోని మద్యలో గ్రామం ఈడీగ పల్లె సచివాలయంలో గ్రామ సభ నిర్వహించడం జరిగినది ఈ సభ ముఖ్య ఉద్దేశం గ్రామంలో పారిశుధ్యం పైన ఉపాధి హామీపనులు, ప్రభుత్వంలో ప్రజలను భాగస్వామ్యం చేయడం, లాంటివి చర్చించడం జరిగినది

ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బందితోపాటు సర్పంచ్ తుమ్మల చంద్రమ్మ, ముమ్మిరెడ్డి బాబురెడ్డి, కావలి ఆంజనేయులు, లావణ్య, వ ట్టి కాళ్ల బాలకృష్ణ, చంద్ర, గంటా వెంకటకృష్ణ, తుమ్మల శ్రీధర్, తుమ్మల గంగయ్య, కట్టమీద ఆంజనేయులు, ఫీల్డ్ అసిస్టెంట్ అంజి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## మాచర్ల ఎక్సైంజ్ పోలీసుస్టేషన్ పరిధిలో పది మద్యం షాపులు : సీఐ వెంకట రమణ



జనసముద్రంన్యూస్, అక్టోబర్ 2,
పల్నాడు జిల్లా, మాచర్ల.

మాచర్ల ఎక్సైంజ్ పోలీసుస్టేషన్ పరిధిలో 10 మద్యం షాపులకు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసినట్లు ఎక్సైంజ్ సీఐ వెంకట రమణ బుధవారం తెలియజేశారు. పట్టణ పరిధిలో 3 షాపులు, మాచర్ల రూరల్ లో 2, దుర్గి మండలంలో 2, వెల్దుర్తి మండలంలో 3 దుకాణాలు మంజూరు అయినట్లు సీఐ చెప్పారు.

ఉత్సాహవంతులు ఎవరైనా ఉంటే 2లక్షలు కట్టి టెండర్ ప్రక్రియ లో పాల్గొనవలిసిందిగా ఆమె తెలిపారు. మాచర్ల పట్టణ పరిధిలో లైసెన్స్ ఫీజు 65లక్షలు, వెల్దుర్తి, దుర్గి మండలాలకు 55 లక్షలు గా లైసెన్స్ ఫీజు నిర్ణయించామన్నారు.

## గ్రామపంచాయతీలో గ్రామ సర్పంచ్ లేకుండానే గ్రామసభ




జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి అక్టోబర్ 03

లింగపాలెం మండలం.బోగోలు గాంధీ జయంతి సందర్భంగా గ్రామంలో గ్రామ సభ నిర్వహించాల్సి ఉండగా తెలుగుదేశం, జనసేన & బిజెపి నాయకులతో ప్రోటోకాల్ పాటించకుండా గ్రామ సభ నిర్వహించిన కార్యదర్శి కె. ఈశ్వరి.ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## అంగన్వాడి సిబ్బంది ఏర్పాటుచేసిన స్టాల్స్ ను పరిశీలించిన మంత్రి మండిపల్లి



లక్కిరెడ్డిపల్లె రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం,జనసముద్రం న్యూస్,అక్టోబర్ 2: మండలంలోఏర్పాటు చేసినటువంటి గ్రామసభలో ఐసిడిఎస్ లక్కిరెడ్డి పల్లె సెక్టర్ లో అంగన్వాడి సిబ్బంది సిడిపిఓ, సూపర్వైజర్స్, కార్యకర్తలు, అందరూకలిసిఏర్పాటుచేసినటువంటి,దీపోత్సవం కార్యక్రమంలో పాల్గొని,వాళ్ళు ఏర్పాటు చేసినటువంటిస్టాల్స్‌లోనవధాన్యాలు, కూరగాయలు, కూరలు, పిండి వంటలు, రకరకాల అయినటువంటి వాటితో, స్టాల్స్ సుందరంగా ఏర్పాటు చేశారు, మంత్రి వారిని సంవత్సరం క్రితం మీరు దేనికి ధర్నా చేశారని, అడిగి తెలుసుకున్నారు, వాళ్ళు ఇంక్రిమెంట్స్ కోసమని తెలియజేశారు ఆయన మీ సమస్యలను గురించి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తానని ఈ సమస్యలు పరిష్కరిస్తారని కూడా తెలియజేశాడు అంగన్వాడి సిబ్బంది ఆయనకు ధన్యవాదాలు తెలియజేశారు

## గాంధీ జయంతి పురస్కరించుకొని క్లాత్ మిత్రులకు మంత్రి మండిపల్లి సన్మానం



లక్కిడి పల్లి రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ అక్టోబర్ 2

లక్కిరెడ్డిపల్లి.పారిశుద్ధ కార్యక్రమాల్లో పాల్గొనే కార్మికులను జాతిపిత మహాత్మా గాంధీ స్ఫూర్తిగా గౌరవించడం అదృష్టంగా భావిస్తున్న అని మంత్రి మండిపల్లిరాంప్రసాద్ రెడ్డి చెప్పారు.బుధవారం నాడు లక్కిరెడ్డిపల్లి లో గాంధీ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక గ్రామ సభలో క్లాప్ మిత్రులకు బట్టలు ,పండ్లు పంపిణీ చేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ.. మహాత్మా గాంధీజీ సిద్ధాంతం అహింస, స్వచ్ఛత ఎక్కడైతే స్వచ్ఛత ఉంటుందో అక్కడ పరిసరాలు పరిశుభ్రంగా ఉండి ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం ఉంటుంది. ప్రతి ఒక్కరూ స్వచ్ఛత పాటించాలని కోరారు. నేడు జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా స్వచ్ఛతను పాలుపంచుకునే కార్మికులను గౌరవింగా పేర్కొన్నారు.

మండలాన్ని స్వచ్ఛత గా ఉంచడంలో కీలకపాత్ర పోషిస్తున్నారు. స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో ఉత్తమ పనితీరుతో మంచి కార్యక్రమాలు గ్రామీణ విభాగంలో సఫాయిమిత్ర సురక్ష కాంపోనెంటల్ లో అన్నమయ్య జిల్లా ఉత్తమ అవార్డు అందుకోవడం మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, మదన్ మోహన్, డాక్టర్ షఫీ నాయక్ మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.


## కన్నాపురం లో గ్రామసభ



జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్, ఈ.మనోహర్ , అక్టోబర్ 02,

ఏలూరుజిల్లా,కొయ్యలగూడెంమండలం, కన్నాపురం గ్రామంలో ఈరోజు ఉదయం కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన గ్రామసభ కార్యక్రమం పంచాయతీ కార్యాలయంలో జరిగింది ఈ కార్యక్రమానికి కన్నాపురం సర్పంచ్ ఉప్పల. పద్మావతి , ఉప సర్పంచ్ మొహమ్మద్ ముంతాజ్ బేగం, ఎంపీటీసీలు షేక్.బాజీ, కాగితాల.గణపతి, తెలుగుదేశం టౌన్ అధ్యక్షులు బొమ్మ.వెంకట రామగంటయ్య , భోగిశెట్టి. రాఘవ, హాజరయ్యారు, ముందుగా గాంధీ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా సర్పంచ్ ఉప్పల. పద్మావతి మాట్లాడుతూ గ్రామంలో జరిగే పారిశుధ్యం , పనుల గురించి వివరించారు, స్వచా హి సేవ కార్యక్రమం గురించి వివరించారు, అలాగే స్వచ్ఛభారత్ విశిష్టత గురించి తెలియజేశారు, గ్రామంలో పొడి చెత్త తడి చెత్త విడివిడిగా సేకరించాలని దానికి ప్రజలు తమ వంతు సహకారం అందించాలని అన్నారు, అదేవిధంగా గ్రామంలో చెత్తను ఎక్కడపడితే అక్కడ పడవేయకుండా నిర్దేశిత ప్రదేశాల్లో మాత్రమే వేయాలని అదేవిధంగా చెత్తకుప్పలు ఉన్నచోట చెత్తను తొలగించినవెంటనే మళ్ళీ చెత్త వెయ్యకుండా అదే ప్రదేశంలో మొక్కలు నాటే కార్యక్రమం చేయాలని వారు ఆదేశించారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులను అధికారులు , నాయకులు సన్మానించారు, ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ చిన్ని.కుమారి , సురేష్ ఉప్పల కృష్ణ , సరికొప్పుల.వినోద్, కూటమి నాయకులు, కార్యకర్తలు, శ్రేణులు, ప్రజలను పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామురి ని సన్మానించిన మంత్రి మండిపల్లి..



లక్కిరెడ్డిపల్లె రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ అక్టోబర్ 2

లకిడిపల్లిలో గాంధీ జయంతిని పురస్కరించుకొని జరిగినటువంటి ప్రత్యేక గ్రామ సభలో జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ గారిని అన్నమయ్య జిల్లాకు స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో ఉత్తమ అవార్డు వచ్చినందుకు గాను ఘనంగా సన్మానించారు. ఇలాగే ఇక మీదట కూడా మీ సేవలు మాకు అవసరమని మంత్రి కలెక్టర్ ని కోరారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు, టిడిపి కార్యకర్తలు మండల అధికారులు పాల్గొన్నారు

## పామిడి లో ఘనంగా “గాంధీ జయంతి” వేడుకలు



జనసముద్రంన్యూస్,అక్టోబర్02(పామిడి ) పామిడిపట్టణంనందు,గ్రామ సచివాలయం, పంచాయతీ కార్యాలయ సిబ్బంది, మరియు ఆర్యవైశ్య సంఘం, సంయుక్తంగా కలసి మహాత్మాగాంధీ జయంతి ఘనంగా వేడుకలు నిర్వహించారు.

శ్రీమత్‌వాసవికన్యకాపరమేశ్వరీ దేవాలయం నుండీ మహాత్మా గాంధీ చిత్రపటం తో ఆర్యవైశ్యులు భారీ సంఖ్యలో ర్యాలీ గా బయలుదేరి, గ్రామ పంచాయతీ కార్యాలయం చేరుకొని సంఘం అధ్యక్షులు ఇల్లూరు ఉపేంద్ర, గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, తో పాటు ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు కె. నారాయణ మూర్తి ముఖ్య అతిథులు గా పాల్గొన్నారు.గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రమాణ కార్యక్రమం చేపట్టారు. ప్రపంచము లోని అన్నిదేశాలు అక్టోబర్ 2న అహింస దినోత్సవాన్ని పాటిస్తాయని గాంధీమహాత్ముడు చూపిన అహింస, శాంతి మార్గంలోనడవాలని అందరు, గాంధీ మార్గాలలో ప్రతి ఒక్కరు నడుచుకోవాలన్నారు.

## అనంతరం హరిజనవాడలో త్రాగునీటి బోరును ప్రారంభించిన మంత్రి మండిపల్లి

### త్రాగునీటి పరిష్కారానికి కృషి చేసిన మంత్రికి కృతజ్ఞతలు తెలియజేసిన గ్రామస్తులు



లక్కిరెడ్డిపల్లి రిపోర్టర్ రాయ చోటి నియోజకవర్గ
జనసముద్రం న్యూస్ అక్టోబర్ 2

లక్కిరెడ్డిపల్లి మండలం అనంతపురం గ్రామం చౌటపల్లి హరిజనవాడలో త్రాగునీటి నిమిత్తం నూతన బోరును రాష్ట్ర రవాణా క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రారంభించారు.

మండలంలోని అనంతపురం గ్రామం చౌటపల్లి హరిజనవాడలో గత కొన్ని సంవత్సరాలుగా త్రాగునీటి కొరకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతోంది. ఎన్నో ఏళ్లుగా నీటి ఎద్దడి నెలకొనడంతో గ్రామానికి ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా జరుగుతోంది. చౌటుపల్లి హరిజనవాడకు సంబంధించి ఎలాంటి నీటి వనరులు లేవు. గతంలో ఉన్న బోరు ఎండిపోవడంతో నీటి సమస్యతో ఇబ్బందులు పడడం జరుగుతోంది. త్రాగునీటి ఎద్దడితో ఇబ్బందులు పడుతున్న చౌటుపల్లి హరిజనవాడ గ్రామస్తుల సమస్యను తెలుసుకున్న రాష్ట్ర రవాణా క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అక్కడ త్రాగునీటి బోరు ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారు. దీనికి ఒక శాశ్వత పరిష్కారం చూపే ఉద్దేశంతో మంత్రిగారు స్వయంగా చొరవ తీసుకొని నూతన బోరు వేయించడం జరిగింది. సదరు బోరును బుధవారం అధికారులతో కలిసి మంత్రి ప్రారంభించారు. తమ హరిజనవాడ గ్రామ నీటి సమస్య పరిష్కారానికి కృషి చేసిన మంత్రికి ఈ సందర్భంగా గ్రామస్తులు తమ కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మండల యువ నాయకుడు యనమల మదన్మోహన్, మాజీ ఎఐసిసి అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, ముమ్మి రెడ్డి, బాబుల్ రెడ్డి, కావలి ఆంజనేయులు, గురుస్వామి వెంకటేష్, గంటా వెంకటకృష్ణ ఆదిమూలం చంద్ర, ఆదిమూలం రెడ్డి శేఖర్, చలపతి, సతీష్, శేఖర్ మండల అధికారులు, నాయకులు గ్రామ ప్రజలుతదితరులు పాల్గొన్నారు.

## బత్తుల యల్లయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే జూలకంటి



జనసముద్రంన్యూస్, అక్టోబర్ 2,
పల్నాడు జిల్లా, మాచర్ల.

పట్టణంలోని 10వ వార్డులో నివాసం ఉంటున్న బత్తుల యల్లయ్య కుటుంబాన్ని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి బుధవారం పరామర్శించి, మీ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు యెనుముల కేశవరెడ్డి, మాచర్ల పట్టణ టీడీపీ అధ్యక్షుడు కొమెర దుర్గారావు, ఉప్పుతోళ్ళ చెన్నకేశవులు, ఉప్పుతోళ్ళ ఆనంద్, పదోవార్డు 63వ బూత్ ఇంచార్జ్ ఎస్కే జానీ భాష , భవానీ శంకర్, బత్తుల రమణ, కృష్ణ , సాతులూరి కృష్ణ , వేముల మంగమ్మ మరియు పలువురు ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మాచర్ల తహసిల్దార్ కార్యాలయంలో మహాత్మ గాంధీ జయంతి కార్యక్రమం



జనసముద్రంన్యూస్, అక్టోబర్ 2,
పల్నాడు జిల్లా, మాచర్ల.

మహనీయుడు జాతిపిత మహాత్మా గాంధీ జయంతి ని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.ముందుగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు. ఈసందర్భంగా ఎం.ఆర్.ఓ జియా ఉల్ హక్ మాట్లాడుతూ ఆయన ఆశయాలు నేటి తరానికి ఆదర్శమన్నారు. అహింసా మార్గంలో నాటి బ్రిటిష్ పాలకులను ఎదిరించి భారతీయులకు వారి నుంచి విముక్తి కల్పించిన మహనీయుడు గాంధీజీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శ్రీనివాసరావు, సీనియర్ అసిస్టెంట్ రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## మద్దిరేవులలో ప్రభుత్వ రాయితీతో ఉలవల పంపిణీ కార్యక్రమం



లక్కిరెడ్డి పల్లె రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ అక్టోబర్ 2

మండలంలోని మద్దిరేవుల గ్రామంలో ఈడిగ పల్లి వద్ద రైతుభరోసా కేంద్రంలో టిడిపి నాయకులు సచివాలయం సిబ్బంది, ఉలవలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు వారు మాట్లాడుతూ ప్రభుత్వం 80% సబ్సిడీ కలిగిస్తుందని 10 కేజీలు ఉలవల ప్యాకెట్ 175 మాత్రమే అని ఈ సబ్సిడీ వలవలనఅందరూవినియోగించుకోవాలని తెలియజేశారు

ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది లావణ్య, సర్పంచ్ చంద్రమ్మ ముమ్మిరెడ్డి బాబురెడ్డి, కావలి ఆంజనేయులు, తుమ్మల శ్రీధర్ వట్టి కాళ్ళ కాళ్ల బాలకృష్ణ, చంద్ర,గంట వెంకటకృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ అంజిజయరాజు,రామరాజుకట్టమీద ఆంజనేయులు,నాగ సాయి,బాలు,గంట నాగార్జున తదితరులు పాల్గొన్నారు

## తాళ్ళపల్లి లో ఘనంగా జరిగిన గాంధీ జయంతి వేడుకలు





జనసముద్రంన్యూస్, అక్టోబర్ 2,
పల్నాడు జిల్లా, మాచర్ల మండలం.

తాళ్లపల్లి గ్రామపంచాయతీ లో గాంధీ జయంతి వేడుకలు బుధవారం గ్రామ సర్పంచ్ పసుపులేటి బ్రహ్మనాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించటం జరిగింది. శానిటేషన్ వర్కర్స్ కు సలహాలు జాగ్రత్తలు ఇచ్చినారు. వారినీ శాలువాలతో గౌరవంగా సత్కరించటం జరిగినది. మరియు స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామపంచాయతీ సెక్రటరీ వెంకట రామయ్య , సంఘమిత్ర రీఛార్జ్ ట్రైనింగ్ అండ్ కన్సల్టెన్సీ సర్వీసెస్ మేనేజర్ యం.కోటేశ్వరరావు, శానిటేషన్ వర్కర్స్ ని గౌరవంగా శాలువాలతో సత్కరించటం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయం సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు. రోడ్లు, కాలువలు శుభ్రపరచడం జరిగింది.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram